ఆదిలాబాద్ వార్త
ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,
బుధవారం 21, జూన్ 2023 | 8 పేజీలు



## బాసర ట్రిపుల్ ఐటీ ముట్టడికి ప్రయత్నించిన టివిజెఎస్



2 లో..

-వాస్తవాలను వెలుగులోకి రాకుండా అడ్డుకుంటున్నారు
--టీవిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వినోద్ కుమార్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

తెలంగాణ జనసమితి విద్యార్థి విభాగం (టీవిజెఎస్) రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రిపుల్ ఐటీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.



వివరాలు 2 లో..

## విద్యారంగంలో తెలంగాణ దేశానికే ...
# రోల్ మోడల్

**నూతన పాఠశాలలను ప్రారంభిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

తెలంగాణ స్వరాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి సీఎం కేసీఆర్ అనేక చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. గురుకులాలు అద్భుతమైన ఫలితాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారాయని తెలిపారు. విద్యారంగంలో తెలంగాణ దేశానికే రోల్‌మోడల్‌గా మారుతున్నదని పేర్కొన్నారు. దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న విద్యాదినోత్సవం సందర్భంగా మన ఊరు మనబడి కార్యక్రమంలో నిర్మల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన రాంనగర్, సోఫీనగర్ పాఠశాలను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు.

## అభివృద్ధిని చాటి చెప్పడానికే దశాబ్ది
# ఉత్సవాలు



2 లో..

- తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం
- ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9సంవత్సరాలు పూర్తి చేసుకొని 10వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజల సంక్షేమమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన అనేక పథకాలలో సాధించిన విజయాలను, రాష్ట్ర అభివృద్ధి సగర్వంగా చాటి చెప్ప డానికి తెలంగాణ అవ తరణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నామని ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎఫ్.సి.ఏ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన వేడుకలను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, ట్రైనీ కలెక్టర్ గౌతమి, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రతి తెలంగాణ బిడ్డ తన వంతు పాత్ర పోషించారని, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం గత 9 సంవత్సరాల పాలనలో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు, రైతుల సంక్షేమమం కోసం రైతుబంధు, రైతు భీమా, చెరువుల పున:రుద్ధరణ కొరకు మిషన్ కాకాతీయ, వృద్ధులు , దివ్యాంగులు, మహిళా సంక్షేమమం కోసం ఆసరా పెన్షన్లతో పాటు అనేక సంక్షేమా భివృద్ధి పథకాలతో తెలంగాణ రాష్ట్రం అహర్నిశలు ప్రజల కొరకు కృషి చేస్తుందని అన్నారు.




2 లో..

- అందమైన భవనం, తరగతి గదులు, మౌలిక వసతుల కల్పన

## మన ఊరు- మనబడితో మారిన పాఠశాలల
# రూపురేఖలు

**జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలని, బడి పిల్లల భవితకు బంగారు బాటలు వేయాలంనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు మ ఊరు-మనబడి, మన బస్తీ-మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కుమ్రం భీం ఆసిఫా బాద్ జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహ దేవ రావు అన్నారు.



2లో...

## ఆరోగ్యానికి
# యోగా



- ▸▸ నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం
- ▸▸ మానసిక, శారీరక సమస్యల పరిష్కారానికి దోహదం

*కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త :*

జనం ఇప్పుడు కాలంతో పాటు పరిగెడుతున్న క్రమంలో జీవనశైలి మారిపోయి ఒత్తిళ్లు పెరిగిపోయాయి. దీంతో వచ్చిన మానసిక, శారీరక సమస్యలను దూరం చేసేందుకు రకరకాల మందులు వాడుతున్నారు. కొంత ఉపశమనం దొరుకుతున్నా శాశ్వత పరిష్కారం దొరకడం లేదు. దీంతో అందరి దృష్టి యోగా మీద పడింది. యోగా అనేది ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధుల నివారణకు ఆరోగ్య పరిరక్షణకు, మానసిక వికాసానికి దోహదం చేసే సాధనల్లో ముఖ్యమైంది. యోగా వ్యక్తి జీవితంలో కొత్త వెలుగులు నింపుతుందనే మాట వాస్తవం. ఆసన, ప్రాణాయామాలు ఆచరించే వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం పొందుతారు. యోగా సాధనల్లో ఆసనాలు వేయడం ఒక ప్రక్రియ.



# మన ఊరు - మనబడితో మారిన పాఠశాలల రూపురేఖలు

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :** . తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా కాగజ్‌నగర్ మండలంలోని ఎంపీపీఎస్ చింతగూడ, నజ్రూల్‌నగర్ మన ఊరు మనబడి కార్యక్రమంలో పూర్తియిన పాఠశాలలో అదనపు తరగతుల నిర్మాణం, త్రాగునీటి పంపు, ప్రహారిగోడ, మరుగుదొడ్లు, మూత్రశాలల రూంలను సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మౌలిక సవతుల కల్పనలో దేశంలో మన రాష్ట్రం ముందంజల్లో ఉందన్నారు. విద్యారంగం





బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపటినందని తెలిపారు. విద్యకు అధిక ప్రాధాన్య ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సర్కారు స్కూళ్లను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. మన ఊరు మనబడి పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా కోట్ల రూపాయలతో మౌళిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సకల వసతులు కల్పించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. పాఠశాల విద్యలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. ఇలా అన్ని సౌకర్యాలు కల్పించడంతో ఉపాధ్యాయులు కూడా ప్రశాంత వాతావరణంలో పాఠాలు బోధించే అవకాశం కలిగిందన్నారు. గ్రామాల్లో పాఠశాలలోని పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన చేపట్టిన దశల వారిగా డిజిటల్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేస్తుందన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీ భవిష్యత్‌ను ఉన్నతంతగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా కాగజ్‌నగర్ మండలంలోని ఎంపియూపిఎస్ చింతగూడ, నజ్రూల్‌నగర్ పాఠశాలలను మన ఊరు మన బడి కింద ఎంపిక చేసి పనులు పూర్తిచేయడం జరిగిందన్నారు. పాఠశాల పనులను త్వరగా పూర్తి చేసిన సర్పంచ్‌లను, అధికారులను ,కాంట్రాక్టర్‌ను, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక రంగాల్లో ముందుకు పోతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు మన ఊరు -మనబడి కార్యక్రమం తీసుకువచ్చి పాఠశాలల రూపు రేఖలు మార్చడం చాలా గొప్ప విషయమని ఆడ బిడ్డల చదువుల కోసం, పేద తరగతి విద్యార్థుల కోసం కేసిఆర్ విద్యారంగంలో అనేక మార్పులు తీసుకువచ్చి వారిని విద్యావంతులుగా తిర్చి దిద్దుతున్నారని అన్నారు. అంతకు ముందు పాఠశాల ప్రారంభోత్సవానికి వచ్చిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జడ్పి వైస్ చైర్మన్‌లను ఉపాద్యాయులు, విద్యార్థులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అంనతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి చీపిరిశెట్టి శంకర్, మండల విద్యాధికారి గడ్డం భిక్షపతి, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మినారాయణ,చింతగూడ సర్పంచ్ ఆత్రం సంజీవ్, కోయవాగు సర్పంచ్ లక్ష్మి, ఎంపీటిసి అరికిళ్ల కుమార్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు, సిద్దిక్, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌ఖాన్, చింతగూడ మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, జడ్పిఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాద్యాయులు తలండి లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు కట్ట ప్రసాద్, కలీం, విద్యాకమిటి చైర్మన్ జాడి సంగీత, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్యానికి యోగా

*కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :**జనం ఇప్పుడు కాలంతో పాటు పరిగెడుతున్న క్రమంలో జీవనశైలి మారిపోయి ఒత్తిళ్లు పెరిగిపోయాయి. దీంతో వచ్చిన మానసిక, శారీరక సమస్యలను దూరం చేసేందుకు రకరకాల మందులు వాడుతున్నారు. కొంత ఉపశమనం దొరుకుతున్నా శాశ్వత పరిష్కారం దొరకడం లేదు. దీంతో అందరి దృష్టి యోగా మీద పడింది. యోగా అనేది ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధుల నివారణకు ఆరోగ్య పరిరక్షణకు, మానసిక వికాసానికి దోహదం చేసే సాధనల్లో ముఖ్యమైంది. యోగా వ్యక్తి జీవితంలో కొత్త వెలుగులు నింపుతుందనే మాట వాస్తవం. ఆసన, ప్రాణాయామాలు ఆచరించే వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం పొందుతారు. యోగా సాధనల్లో ఆసనాలు వేయడం ఒక ప్రక్రియ. దీని వల్ల శరీరం లావెక్కడం తగ్గడంతో పాటు ముఖ తేజస్సు వంటివి ఉంటాయి. శివ పార్వతుల వల్ల ఈ యోగాసనాలు ఆవిర్భవించినట్లు పురాణాలు చెబుతున్నాయి. యోగాలో 84 ఆసనాలు ఉండగా 32 అతి ముఖ్య మైనవి. యోగా భారతదేశంలో పుట్టిన ట్లుగానే చెప్పుకోవచ్చు. అయితే దీనిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేసింది. దీంతో ప్రతీ ఏటా జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించే కృషి చేసింది. గతంలో కేవలం యోగా నేర్పేవారు. కాని ఇప్పుడు విరివిగా యోగా కేంద్రాలను ఏర్పాటు కావడంతో ఉదయం నాలుగు గంటలకే వెళ్లి యోగా కార్యక్రమాలు చేస్తున్నారు.



**ప్రయోజనం...**

యోగాతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వయస్సుతో నిమిత్తం లేకుండా శ్రమ పద్దతిలో నిత్యం యోగా చేస్తే ఎంతో ప్రయోజనం ఉంటుంది. ప్రధానంగా కీళ్ల నొప్పులు, రక్తపోటు, అల్సర్, మధుమేహం, ఉబ్బసం తదితర వ్యాధులను నయం చేయడంతో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. యోగా చేసే వారు యోగా శాస్త్రము ప్రకారం కడుపులో పట్టే దానికంటే సగం మాత్రమే తినాలి. 1/3 వంతు భాగం నీరు తాగాలి. మిగితా భాగం గాలి ప్రసరించడానికి ఖాళీగా ఉండాలి. మసాలాలు, వేపుళ్లు, ఘాటైన పోపులు, ఉప్పు కారం ఎక్కువగా వాడరాదు. పండ్లు, కూరగాయాలు తినడానికి ప్రాధాన్యం ఇవ్వాలి. క్యారెట్, బీట్రూట్, క్యాబేజీ, కొబ్బరి బొండం, బొప్పాయి, ఉసిరికాయ, అల్లం, ద్రాక్ష,నిమ్మ, టమాటా, తేనే, ఆకుకూరలు వంటివి తీసుకుంటే గుండె జబ్బులు, టీబీ, మూత్రపిండ సమస్యలు, కీళ్ల నొప్పులు, అజీర్ణం, మలబద్ధకం, నరాల బలహీనత తదితరాల నుండి బయటపడొచ్చు.

# బాసర ట్రిపుల్ ఐటీ ముట్టడికి ప్రయత్నించిన టివిజెఎస్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి :** ట్రిపుల్ ఐటి ప్రధాన ద్వారం వద్ద ఆందోళనకు దిగిన విద్యార్థి జనసమితి నేతలను పోలీసులు అరెస్ట్ చేసి బాసర పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా టివిజెఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఇప్పటి వరకు విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం సమీక్ష నిర్వహించకపోవడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సర కాలంలో నలుగురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడితే యూనివర్సిటి యాజమాన్యం విద్యార్థులకు భరోసా ఇవ్వడం లేదని విమర్శించారు. రెండు రోజుల వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థినులు బలవన్మరణాలకు పాల్పడితే ఇప్పటి వరకు కూడా ప్రభుత్వం యూనివర్సిటి యాజమాన్యం వాస్తవాలు వెలుటులోకి రాకుండా అడ్డుకుంటూ విద్యార్థినీల ఆత్మమత్యల మీద కట్టు కథలు అల్లుతుందని ఇప్పుడైన విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు మానుకోవాలన్నారు. బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చాన సమస్యలు పరిష్కారం కాలేదని, విద్యార్థులపై యూనివర్సిటి యాజమాన్యం ఒత్తిడి తెచ్చి ఆంక్షలు విధించడం కాకుండా మానసిక శిక్షణ తరగతులు నిర్వహించి వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించి విద్యార్థుల ఆత్మమత్యలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. విద్యార్థినిల ఆత్మహత్యల వెనుక ఆనేక అనుమానాలు దాగి ఉన్నాయని వాటిని నిగ్గు తేల్చాడానికి సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మరణించిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని లేని పక్షలంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో విజెఎస్ నాయకులు బసంత్, మహేష్, మనోజ్ కుమార్, సతీష్, గంగాధర్, నవీన్, విజయ్, కృష్ణ, నరేష్, కిరణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతిబాటలో ముందుకు సాగుతున్నదని, 9 ఏళ్లలో ఊహించని విధంగా విద్యాభివృద్ధిలో పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ప్రైవేటు, కార్పోరేట్ విద్యాబోధన, మౌళిక వసతులు కల్పిస్తు న్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ దూరదృష్టితో



గ్రామీణులకు, పేదలకు, నాణ్యమైన ఇంగ్లీష్‌మీడియం విద్యను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఒకపక్క ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ మరోపక్క సంక్షేమ శాఖలవారీగా కొత్తగా గురుకుల పాఠశాలలను నెలకొల్పుతూ సత్ఫలితాలు సాధిస్తున్నామని వివరించారు. అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 25 లక్షల మంది విద్యార్థులకు రూ.140 కోట్లతో రెండు జతల యూనిఫామ్స్, రూ.190 కోట్లతో ఉచితంగా టెక్స్‌బుక్స్, సంవత్సరం పొడవునా రూ.35 కోట్ల ఖర్చుతో రాగిజావ ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారని పేర్కొన్నారు. 12 లక్షల 50 వేల మంది విద్యార్థులకు 56 కోట్ల విలువ గల నోట్‌బుక్స్, 34.25 కోట్ల విలువ చేసే ట్యాబ్స్ 19800 మంది టీచర్స్‌కు అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, డిఈవో రవీంధర్‌రెడ్డ, ఇతర శాఖల అధికారులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబివృద్ధిని చాటి చేప్పడానికే దశాబ్ది ఉత్సవాలు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి :** అధికార వికేంద్రీకరణ ద్వారా జిల్లాలు, మండలాలు, గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. రెప్పపాటు సమయం కూడా కోత లేకుండా 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తూ రైతులకు వ్యవసాయ సాతు కొరకు ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో చేపట్టి అమలు చేస్తున్న పథకాలను దేశంలోని రాష్ట్రాలు అనుసరిస్తున్నాయంటే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని చెప్పడానికి గర్విస్తున్నాని తెలిపారు. జాతీయ స్థాయి గ్రామపంచాయతీ అవార్డులలో టాప్ 20లో 19 అవార్డులు రాష్ట్రానికే వచ్చాయని, ప్రతి రంగంపై ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం తలసరి ఆదాయంంలో విద్యుత్ వినియోగంలో ప్రథమ స్థానంలో ఉందని ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ అందించామని, చెరువులకు పూర్వ వైభవం తెచ్చుకున్నామని తెలిపారు. నేడు ప్రతి తెలగాణ బిడ్డ ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం చెన్నూర్ నియోజకవర్గంలో గత రబీ సీజన్‌లో 31వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యంను కొనుగోలు చేయడం జరిగిందని, ఈ సారి 107 వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 68వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి మౌళిక సాదుపాయాల నడుమ నాణ్యమైన విద్య అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమం మొదటి విడుతలో జిల్లాలో 248 పాఠశాలలను ఎంపిక చేసి 12 విభాగాలలో 90 కోట్ల రూపాయల అంచనా వ్యంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తరగతి గదులు, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, వంటశాల, భోజనశాల, ప్రహారీగోడ, చాక్‌బోర్డు, పెయింటింగ్ ఇతర పనులు చేపట్టడం జరిగిందని, మిగిలిన 748 పాఠశాలలను దాదాపు 245 కోట్ల రూపాయల వ్యంతో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠవాలల్లో దాదాపు 50వేల 38 మంది విద్యార్థిని, విద్యార్థులు చదువుకుంటున్నారని, ఒకరికి రెండు ఏకరూప దుస్తుల జత చొప్పున వీరందరికి 1లక్షా 64వేల ఏకరూప దుస్తులు, 3లక్షల 34 ఉచిత పాఠ్యపుస్తుకాలతో పాటు నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. విద్యాలయాల ద్వారా 3వేల 500 మంది బాలికలకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విధ్యాభివృద్ధికి అనేక కార్యక్రామల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను సన్మానించడంతో పాటు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. తొలిమెట్టు ఎగ్జిబిషన్ అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, ఉపాధ్యాయులు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషిచేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్క కార్యకర్త కృషిచేయాలని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డిలు అన్నారు. మహాజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారంరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని మహేశ్వర్‌రెడ్డి క్యాంప్ ఆఫీసు నందు సీనియర్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీలో గత 30 సంవత్సరాలుగా పనిచేసినటువంటి కార్యకర్తలతో సమావేశం నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పార్టీ కొరకు పనిచేసిన సీనియర్లందరినీ పార్టీ గుర్తిస్తుందని నరేంద్రమోడీ 9 సంవత్సరాల పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న రోజుల్లో అసెంబ్లీలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సీనియర్ నాయకులు, కార్యకర్తలకు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒడిసెల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సామ రాజేశ్వర్‌రెడ్డి, మెడిసెమ్మ రాజు, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీ, సీనియర్ నాయకులు కొరిపెల్లి నారాయణరెడ్డి, అడెపు సుధాకర్, వెంకట్‌రావు, రచ్చ మల్లేష్, అయ్యన్నగారి రాజేంధర్, టి.ఎన్‌స్వామి, నారాయణగౌడ్, రాచకొండ సాగర్, ఆడెపు మహేంధర్, బట్టు సంతోష్‌రాజ్, బట్టు హనుమంత్‌రాజ్, ముత్యంరెడ్డి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త

## రక్తదాతకు ఘన సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బానందు వై.సాయన్న అనే ఉపాధ్యాయులు మంగళవారం రోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సన్మానించడం జరిగింది. ఈయనకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై జూన్ 14వ తేదిన హైదరాబాద్‌లో రెడ్‌క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రధానోపాధ్యాయులు తవ్వీముద్దీన్, వెంకటేశ్వర్‌రావు, సిరాజ్ ఇర్ఫాన్, రాములు, అతరుద్దీన్, భూమన్న, లక్ష్మణ్, ఇష్యాత్, దశరథ్, మంజుల, విశ్వనాథ్ వర్మ, తులసీ, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఘనంగా విద్యా దినోత్సవం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



తెలంగాణ అవతరణ ఉత్సవాలలో భాగంగా నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని కేజీబీవీలో మంగళవారం రోజున విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ముందుగా జెండా ఆవిష్కరణ చేశారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్‌లు అందించారు. విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. 2023 సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు విద్యార్థుల తల్లితండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగం వీరేష్ కుమార్, ఎంపిపి అక్షర అనీల్, ఎంపిడివో మోహన్, తహసిల్దార్ కరీం, పాఠశాల ప్రత్యేక అధికారి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సోఫీనగర్‌లో పర్యటించిన మున్సిపల్ చైర్మెన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్ ప్రాంతంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ మంగళవారం రోజు పర్యటించారు. మురికి నీటి నాళాలు, కాలనీ రోడ్లకు ఇరువైపులా పెరిగి ఉన్న బండరాళ్లు, పిచ్చిమొక్కలు వంటివి తొలగింపచేశారు. అనంతరం కాలనీవాసులతో మున్సిపల్ చైర్మెన్ మాట్లాడారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కృషితో త్వరలో పలు అభివృద్ధి పనులు చేపట్టి శాశ్వతంగా సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మెన్ తెలిపారు. కాలనీలో రోడ్డు పక్కకు పెరిగిన పిచ్చిమొక్కలను వెంటనే తొలగింపచేయాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు సూచించారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్ అబ్దుల్ మతిన్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న పవార్ రామారావు పాటిల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భైంసా మండలంలోని కోతల్‌గామ్ గ్రామంలో భారతీయ జనతాపార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం గ్రామంలో నిర్వహించిన మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. గడిచిన 9 సంవత్సరాలలో ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రజా ఆమోదిత సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ రాబోవు రోజులలో బీజేపీ హయాంలో ఊరి సమస్యలన్నీ తప్పకుండా పరిష్కరిస్తామని తెలియజేశారు. వీరితోపాటు మీర్జాపూర్ ఎంపిటిసి రజాక్, ఏనుగు గంగారెడ్డి, దశరథ్ పటేల్, సాయినాథ్, హరీష్, తిరుపతి, శ్రీనివాస్, గజేంధర్, రవికిరణ్, ప్రశాంత్ , బర్కరి భూమేష్, శివ,ప్రవీణ్, రాజు, రాజశేఖర్, మారుతి, పోతన్న, ముత్యంరెడ్డి, గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడాలి

### - నిబంధనలు తుంగలో తొక్కుతూ యథేచ్ఛగా పశువుల రవాణా

### - లింగాపూర్ భజరంగ్‌దళ్ శాఖ

కడెం, ప్రభాతవార్త :



గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని భజరంగ్‌దళ్ లింగాపర్ శాఖ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో తహసిల్దార్ చిన్నయ్యకు కడెం పోలీస్‌స్టేషన్‌లో గోవులన అక్రమంగా తరలించి గోవుల వదను చేస్తున్నారని, వీటిని అరికట్టాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవుల సంరక్షణకు గట్టి నిఘాను ఏర్పాటుచేసి ఒక్క ఆవు ఎద్దు కూడా వదకు గురికాకుండా చూడవల్సిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అక్రమంగా గోవులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ లింగాపూర్ శాఖ నాయకులు రంజిత్, సిద్దు, సాయి, హరీష్ పాల్గొన్నారు.

## ప్రైవేటుకు ధీటుగా సర్కార్ బడి

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని పాత మద్దిపడగ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎస్సేరైటింగ్, డ్రాయింగ్, సాంగ్స్ కాంపిటీషన్స్ నిర్వహించి సర్టిఫికెట్‌లు, బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్స్‌ను అందించారు. పాఠశాల నిరంతర అభివృద్ధికి తోడ్పడుతున్న గ్రామ సర్పంచ్ ప్రవీణ్‌కు, ఎస్ఎంసి చైర్మెన్ నీలయకు , విలేజ్ సెక్రటరీ నరేష్‌కు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిఎల్ ఎన్ చారి మాట్లాడుతూ విద్యార్థులకు తెలంగాణ అవతరణ గురించి సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దశరథ్, పోచయ్య, సుదర్శన్, తిరుపతమ్మ, సునీల్, వినోద్, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జంగాంలో మినీ గ్రంథాలయం ప్రారంభం

జైనూర్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం మండలంలోని జంగాం గ్రామంలో విద్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగాం గ్రామంలో మినీ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ మినీ గ్రంథాలయాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. అదే విధంగా గ్రామంలో ఉన్నా మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, రెండు జతల బట్టలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అందజేశారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యాంరావు,వైస్ ఎంపిపి చిర్లె లక్ష్మణ్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కుమ్ర భగవంతరావు , బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంతియాజ్‌లాలా, గ్రామ పంచాయతీ కార్యదర్శి చెన్న మధుకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్యా దినోత్సవం

**-దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ**

**-పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ఎం.గోపాల్ తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వం, కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఉదయం 9గంటలకు జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, ప్రిన్సిపాల్ ప్రసంగించారు.

**-విద్యావకాశాలు సద్వినియయోగం చేసుకోండి...**

ప్రిన్సిపాల్ గోపల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత కేజి టు పీజీ విద్యలో భాగంగా తెలంగాణ విద్యార్థులకు విద్యా అవకాశాలు మెరుగయ్యాయని తెలిపారు. ఈ అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేకంగా ఏర్పడిన రాష్ట్రంలో విద్యార్థులకు మెరుగైన వసతులు కలుగుతున్నాయని తెలిపారు. వీటిని ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ పి.శ్రీలత మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పుల వలన తెలంగాణ సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు అందరూ ప్రసంగించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీలకు సంబంధించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఆటల పోటీలు, రంగోలి, పోస్టర్ ప్రజెంటేషన్, ఎస్సే రైటింగ్, స్పీచ్ తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థులు బహుమతులు అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆహూతలందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఎం.గోపాల్ ధన్యవాదాలు తెలిపారు. ఈ విద్యా దినోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.గోపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, అకాడమీక్ కో ఆర్డినేటర్ పి.శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

బెల్లంపల్లి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలను ఆకస్మికంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి.సి సుబ్బారాయుడు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని, ఆరోగ్య మహిళా కార్యక్రమంలో అందిస్తున్న సేవలు గూర్చి స్త్రీలలో అవగాహన కల్పించారు. 100శాతం గర్బవతులను నమోదు చేయించాలని, రక్తహీనత హై రిస్క్ గర్బవతులను గుర్తించి ప్రత్యేక శ్రద్ద వహించి అన్ని పీరక్షలు చేయించి వైద్య సేలు అందించాలని, నార్మల్ ప్రసవాలు చేయించాలని అవికూడా ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించాలని, అధిక ఎండలు ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండ దెబ్బకు సంబంధించిన తగు జాగ్రత్తలు ప్రజలకు తెలియజేయాలని, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచి అందజేయాలని, అసంక్రమణ వ్యాధులు-నిర్ధారణ అయిన వెంటనే మందులు అందజేయాలని అన్నారు. కెసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ బెల్లంపల్లి, చెన్నూర్, మంచిర్యాలలో గర్బవతులకు అంజేయబడును అని అన్నారు. వర్షాకాలం ప్రారంభము అవుతుంది కనుక వ్యాధులు ప్రభలే అవకాశాలు ఉన్నాయి గనుక ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వైద్య శిబిరాలను, అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని తెలియజేశారు. కెసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ ద్వారా గర్భిణీ స్త్రీలలో వచ్చే రక్తహీనతను అరికట్టడానికి, పోషక ఆహార స్థాయిని మెరుగుపరచడానికి, తల్లి, పుట్టబోయే బిడ్డల పోషనార్ధం ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామాలలో వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అశ్రద్ద చేయరాదని ప్రభుత్వ వైద్యం పైన నమ్మకం కలిగించాలని జిల్లా వద్యై ఆరోగ్యశాఖ అధికారి సుబ్బారాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణశ్రీ, డాక్టర్ శివప్రల, డాక్టర్ శ్రీవిద్య, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు

మంచిర్యాల, ప్రభాతవార్త





మైత్రి యోగ ప్రకృతి చికిత్స కేంద్రం ఆధ్వర్యంలో ముందస్తు 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు స్థానిక హైటెక్ సిటీలోని ఏషియన్ టవర్స్ వద్ద ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ ఏ వ్యాధులు రాకుండానే కాకుండా నవ యవ్వనంగా ఉండడానికి యోగ ఎంతో అవసరం అని యోగా ద్వారా అందరూ ఆరోగ్యంగా ఉండిఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించాలని తెలిపారు. మైత్రి యోగా కేంద్రం ద్వారా డాక్టర్ సుకుమార్, డాక్టర్ సమీరాల కృషి అభినందనీయం అని అన్నారు. ఈ వేడుకలను మానవాళికి యోగా అందించిన పతంజలి మహర్షిని ప్రార్థిస్తూ డాక్టర్ సుకుమార్, సమీరాలు ప్రారంభిస్తూ యోగా సాధకులు అందరితో సూక్ష వ్యాయామాలు,సూర్య నమస్కారాలు, ఆసనాలు, ప్రాణయామం, చేపిస్తూ వాటి లాభాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులందరు మైత్రి సీనియర్ యోగా టీచర్ సీపతి గోపిని ఎక్స్లెన్స్ ఇన్ యోగ పేరుతో సత్కరించారు. అతిథుల చేతుల మీదుగా యోగా ఇన్స్ట్రక్టర్ కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. మైత్రి సభ్యులు స్టిక్ యోగ విన్యాస యోగ, ఇతర ప్రదర్శనతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్ర మంలో మంచిర్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుబ్బా రాయుడు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఎన్ మూర్తి, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వివేకానంద రెడ్డి, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ త్రినాధరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గుండ సుధాకర్, మైటెక్ సిటి కౌన్సిలర్ చైతన్య సత్యపాల్ రెడ్డి, ప్రముఖ కాంగ్రెస్ నేత కేవి.ప్రతాప్,శ్రీలత సేవాసమితి అధ్యక్షులు విశేశ్వర శర్మ, ఏషియన్ టవర్స్ అధ్యక్షులు బాలరాజు, విద్యుత్ శాఖ డివిజన్ ఇంజనీర్ మోహన్ రెడ్డి, వెలుగు పౌండేషన్ అధ్యక్షులు రాంప్రకాష్, మంచిర్యాలలో స్వచ్ఛంద సంస్థల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తదనంతరం వేడుకల్లో పాల్గొన్న వారికి అమృత ఆహారంతో పాటు నిమ్మరసం అందించారు.

# మంచిర్యాల వార్త

## బెల్లంపల్లి పట్టణ మున్సిపాలిటీకి దక్కిన ఘనమౌన అవార్డు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేతకు హరితహారం విభాగంలో మంచిర్యాల జిల్లాలో గల ఏడు మున్సిపాలిటీలలో ఉత్తమ చైర్పర్సన్గా నేడు హైదరాబాద్ నందు రవీంద్ర భారతిలో రాష్ట్ర మంత్రి వర్యులు ఐకె రెడ్డి, రాష్ట్ర మంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు పట్టణంలో గతంలో లేని విధంగా అభివృద్ధి కొరకు నిరంతర కృషి చేస్తున్నామని దానిలో భాగంగానే పట్టణంలో నేటికి విజయవంతంగా హరిత హారాన్ని కొనసాగిస్తున్నామని దానికి కౌన్సిల్ సభ్యుల సహకారం, మున్సిపల్ సిబ్బంది కృషి మూలంగా ఈ అవార్డు దక్కిందని చాలా సంతోషంగా ఉందని జక్కుల శ్వేత అన్నారు.

## పాఠ్యపుస్తకాలు పంపీణీ చేసిన ఎంపీపీ గడ్డం శ్రీనివాస్

దండేపల్లి, ప్రభాతవార్త



మండలంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో మంగళవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యార్థినులకు పాఠ్యపుస్తకాలు పంపీణీ చేశారు. ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థినిలకు ఉచితంగా పుస్తకాలు, బట్టలు అందిస్తుందని వీటిని సద్వినియోగపరుచుకొని ఇష్టంతో చదువుకొని పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాధానోపాధ్యరాలు మంజుల, నాయకులు గడిపెల్లి సత్తయ్య, కొండు శ్రీనివాస్ దమ్మ సునీల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి అభిమానుల సంబరాలు

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి పట్టణంలోని పంచముఖి ఆంజనేయ దేవాలయంలో రాష్ట్ర చిరంజీవి యువత ఆదేశాల మేరకు మంగళవారం రాంచరణ్ ఉపాసన దంపతులకు కూతురు పుట్టిన సందర్భంగా నిండునూరేళ్ల ఆరోగ్యాంగా ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా అభిమాని మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కలువల శ్రీనివాస్ మాట్లాడుతూ మంగళవారం ఉదయం రాంచరణ్ ఉపాసన దంపతులకు పుట్టిన పాపకు పంచముఖి ఆంజనేయ దేవాలయంలో ఘనంగా ఆర్చన, పూజ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపీణీ చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ ప్రెసిడెంట్ ముద్దం సంతోష్, జనరల్ సెక్రటరీ హనుమంత్, కోశాధికారి రాము, అశోక్, ఇప్ప చిరుతతేజ్ తదితరులు పాల్గొన్నారు.

# తిర్యానిలో ఘనంగా విద్యాదినోత్సవం

తిర్యాని,ప్రభాతవార్త;





తిర్యాని మండలంలోని పాఠశాలల్లో తెలంగాణ దశాబ్ధిఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తిర్యాని మండల కేంద్రంలోని స్థానిక జెడ్పి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ హన్మాండ్ల జగదీశ్,తిర్యాని ఎంపిపి మర్సుకోల శ్రీదేవి,జెడ్పిటీసీ ఆత్రం చంద్రశేఖర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టం అనుకోకుండా ఇష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. గతంతో పోల్చుకుంటే ఇప్పుడు చాల సౌకర్యాలు మెరుగయ్యాయన్నారు. మనఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చక్కగా చదివించుకోవాలన్నారు. విద్యార్థులకు మరింత పౌష్ఠిక ఆహారం అందించడం కోసం మధ్యాహ్నా బోజన పథకం మెనూ కూడా ప్రభుత్వం మార్పు చేయడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియం బోధన జరుగుతుందని ప్రజలందరూ ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలన్నారు. బడి ఈడు కలిగిన పిల్లలందరూ బడిలోనే ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం నోటు పుస్తకాలను పంపిణి చేయడం జరుగుతందని అలాగే రాగిమాల్ట్‌ను కూడా పంపిణి చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులందూ తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను, నోట్‌బక్స్‌తో పాటు ఏకరూప దుస్తులను పంపిణి చేశారు. అలాగే తిర్యాని జెడ్పి పాఠశాలకు చెందిన పి ఆశ్విత పదవ తరగతి ఫలితాల్లో 9.2 జిపిఏతో మండల టాపర్‌గా నిలిచినందున ఆశ్వితను సన్మానించి ఆశీర్వదించారు. అలాగే జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాముతో పాటు ఉపాధ్యాయులను ప్రజాప్రతినిధులు సన్మానిం చారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను అందరిని అలరించాయి. కాగా మండలంలోని విద్యావనరుల కేంద్రంతో పాటు అన్ని పాఠశాలల్లో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి ఆయా గ్రామాల్లో ర్యాలీలను నిర్వహించారు. అలాగే విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహి స్తున్న కార్యక్రమాలతో పాటు పాఠశాలల అభివృద్ధిపై వివరించారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను, ఏకరూప దుస్తులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్ళ శ్రీనివాస్, సింగిల్‌విండో వైస్ చైర్మెన్ చుంచు శ్రీనివాస్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బొమ్మగోని శంకర్ గౌడ్, నాయకులు బుర్ర మధూకర్, కిలిశెట్టి శంకరయ్య, జెడ్పి పాఠశాల ఉపాధ్యాయులు అమరేందర్ రెడ్డి, నటరాజ్, శ్రీధర్, శ్రీనివాస్, మంజుల, బేబిరాణి, అలాగే మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మెన్‌లు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

# కాగజ్‌నగర్‌లో ఘనంగా విద్యా దినోత్సవం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :





తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెలంగాణ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని వార్డు నెం.10, 7,3 ప్రైమరి పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న నోట్ బుక్స్‌లను విద్యార్థులకు అందజేశారు. 10వ వార్డు కౌన్సిలర్ వనమాల విజయ రాము, 7వ వార్డు కౌన్సిలర్ గొడిసెల ఎల్లేష్, 3వ వార్డు కౌన్సిలర్ కనుకుంట్ల శివప్రసాద్ విద్యార్థిని విద్యార్థులకు నోట్‌బుక్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు , విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసి వసతి గృహం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బెడ్‌షీట్స్ అందజేత



వాంకిడి,ప్రభాతవార్త :

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ బీసి బాలుర వసతి గృహం వాంకిడి యందు నిర్వహించిన తెలంగాణ విద్యా దినోత్సవంలో భాగంగా వాంకిడి జడ్పిటిసి డాక్టర్ అజయ్‌కుమార్ వసతి గృహంలోని విద్యార్థులకు నోట్‌బుక్స్, షీట్స్ కార్పెట్స్, ప్లేట్స్, గ్లాసులు, ట్రంక్ బాక్సులు, యూనిఫార్మ్స్ , మైక్‌సెట్, వంట మనుషులకు వంట చేసేటప్పుడు ధరించే యూనిఫామ్స్ అందించారు. ఈ సందర్బంగా జడ్పిటిసి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని , ప్రతీ ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యాలను కలిగి ఉండి కష్టపడి చదువుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడంపై వార్డెన్ తిరుపతిని అభినందించారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కమిటి జిల్లా అధ్యక్షుడు గెడం ఇర్షన్ మాట్లాడుతూ బాగా చదువుకొని సమాజ ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ తిరుపతి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి విరాళం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో పాఠశాల అభివృద్ధికి మాజీ సర్పంచ్ బాణాల గంగారెడ్డి మంగళవారం విరాళం అందజేశారు. పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్కుల కోసం పదివేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబిరి కల్పన నరేష్, మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్, ప్రధా నోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, నాయ కులు ఇస్మాయిల్, శ్రీనివాస్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# పోస్టర్ల ఆవిష్కరణ

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పాలనలో చేసిన పారదర్శకమైన పాలన మరియు చేసిన పథకాల కరపత్రాలను బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ నాయకులతో కలిసి మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్వాయి హరీష్‌బాబు, కొంగ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయా, తాలూకా కన్వీనర్ వీరభద్రచారి, తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో కేంద్ర మంత్రి పర్యటన

## -జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో



మంగళవారం బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జూన్ 22వ తేదీన మత్స్యశాఖ పశుసంవవర్ధక శాఖ డైరీ మంత్రి వర్యులు పురుషోత్తం రూపాల కాగజ్‌నగర్‌లోని ఏకలవ్య పాఠశాల పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ప్రభావశీలులతోటి సమావేశం కానున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్వాయి హరీష్‌బాబు, కొంగ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, జిల్లా ఉపాధ్యాక్షుడు ఈర్ల విశ్వేశ్వర్‌రావు, జిల్లా కోశాధికారి అరుణ్‌లోయా, తాలూకా కన్వీనర్ వీరభద్ర చారి, ఓబీసి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోలెం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# వంజిరి గ్రామ పంచాయతీకి ఉత్తమ అవార్డు

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :



హరితహారం కార్యక్రమంలో భాగంగా కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి గ్రామ పంచాయతీ ఉత్తమ అవార్డుకు ఎంపికైనట్లు ఆ గ్రామ సర్పంచ్ ముంజం రమేష్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన హరితోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ మంత్రి వర్యులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి , హోంశాఖ మంత్రి వర్యులు మహమూద్ అలీ చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డును గ్రామ సర్పంచ్‌కు అందించారు. పంచాయతీలో హరితహారం కార్యక్రమం ద్వారా బృహత్తర పల్లె ప్రకృతి వనం, గ్రామప్రకృతి వనం, చెరువు కట్టలు, ఆయా స్థలాల్లో మొక్కలు నాటడంతో పాటు అధిత్యకంగా మొక్కలను సంరక్షించినందుకు గాను ఉత్తమ పంచాయతీగా ఎంపికైనట్లు సర్పంచ్ తెలిపారు. జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడం ఆనందగా ఉందని అన్నారు.

# అగ్రకుల పార్టీలను ఢీ కొట్టేది ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ

**- పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:





అగ్రకుల పార్టీలను ఢీ కొట్టేది ఏకైక పార్టీ ధర్మ సమాజ్ పార్టీ అని పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్ సవాల్ విసిరారు.దేశంలోనే ఎక్కడ లేనటువంటి ఎక్కడ చేయలేనటువంటి విధంగా పదివేల కిలో మీటర్ల పాదయాత్రను ఎండనకా వాననకా పూర్తి చేసుకొని ఆదిలాబాద్ జిల్లా మొదటి ధర్మ సమాజ పార్టీ ఆవిర్భావ సభను పార్టీ జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్ మహరాజ్ అధ్యక్షతన ఈ సభను నిర్వహించారు. ముందుగా జిల్లా కేంద్రంలో 1000 బైకులతో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు గణేష్ మహరాజ్ మాట్లాడారు. రాష్ట్రంలోనే మొట్ట మొదట ఎమ్మెల్యే అభ్యర్థిని నన్ను డాక్టర్ విశారదన్ మహరాజ్ బలపర్చడం నాకెంతో సంతోషంగా ఉందన్నారు. అగ్ర కుల పార్టీలు మెదల పంచాలంటే మన డీఎస్పీ పార్టీ వాళ్ళ పంపుతున్నాను అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ అధినేత డాక్టర్ విశారదన్ మహరాజ్ మాట్లాడుతూ రెడ్ల కింద దొరాల కింద బానిసలుగా బతుకుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజల కోసమే ఈ ధర్మ సమాజ పార్టీ పెట్టడం జరిగిందని, ఇందులో అగ్రకులాల్లో అణచివేతకు గురవుతున్న వాళ్లు కూడా ఈ పార్టీ వాళ్లకు కూడా న్యాయం చేస్తుందన్నారు.ఈకార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ జిల్లా నాయకులు వెంకటేష్, సంతోష్, రాంచందర్, గంగన్న, నవీన్, సురేష్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల రేపటి వెలుగు దారి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:





తలమడుగు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక సర్పంచ్, నాయకులు మండలంలోని ప్రతి పాఠశాలలో వైభవంగా పాఠశాల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా పురవీధులలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెండాను ఆవిష్కరించి సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలు ఘనంగా ఈ కార్యక్రమాలను జరుపుకున్నారు. ఈసందర్భంగా ఉద్దేశించి స్థానిక సర్పంచ్ కళ్లె కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ రేపటి భావి భారత అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చేది విద్యార్థులు క్రమశిక్షణతో నేర్చుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు వినోద్ రెడ్డి మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాల్లో ఇలా పిల్లలతో కలిసి ఈ పండుగను జరుపుకోవడం ఎంతగానో ఆనందంగా ఉందని, అదేవిధంగా ఆరవ తరగతి ఏడో తరగతి విద్యార్థులకు షూస్ కోరగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కటిపల్లి శ్రీనివాస్‌రెడ్డి స్వయంగా ఆయనే నేను పిల్లలకు చూసుకునిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం పాఠశాలకు మూడు క్లాసు రూమ్‌లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్మార్ట్ బ్లాక్ బోర్డ్స్‌లను పెట్టివగా ఈ రోజు స్థానిక సర్పంచ్ ఉపాధ్యాయులు ప్రారంభించారు. అదేవిధంగా పాఠశాలకు ఎన్నో సేవలు అందించిన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషల్ అసిస్టెంట్ కడే స్వామిని ఉత్తమ ఎస్ఎంసీ చైర్మన్ ఎన్నుకోబడ్డ తలమడుగు ఎస్ఎంసీ చైర్మన్ గంగన్నను ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కల్లెం కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ ఎలుగు చంటి, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ రమాకాంత్, ప్రధానోపాధ్యాయులు వినోద్‌రెడ్డి, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ శ్రీకాంత్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషల్ అసిస్టెంట్ స్వామి, చైర్మన్ గంగన్న,వీడీసీ చైర్మన్ రవీందర్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు, అజయ్ రాజేందర్, మురళీధర్, సుమలత, శంకర్, రాకేష్, నగేష్, కృష్ణ, చైతన్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిజిటల్ తరగతుల క్లాస్ రూమ్‌లను ప్రారంభించిన జడ్పీటీసీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల వేడుకలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవంనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరడిగొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జడ్పీటీసీ అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.అనంతరం నేరడిగొండ మండల జడ్పీటీసీ అనిల్ జాదవ్ చేతుల మీదుగా డిజిటల్ తరగతుల క్లాస్ రూమ్ ప్రారంభించారు. గ్రంథాలయ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ, ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసీ సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

### విద్యార్థికి నగదు బహుకరణ

జడ్పీహెచ్ఎస్ నేరడిగొండ పాఠశాల నుంచి జాతీయ స్థాయిలో ఆటల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆరుషి అనే విద్యార్థినికి ఇంకాపై స్థాయిలో ఆటల్లో ప్రతిభ పెంపొందించడం కోరకు నగదు పారితోషికం రూ.5వేలు సర్పంచ్ వెంకట రమణ తన సొంతంగా అందించడం జరిగింది. వారికి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెలంగాణ విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకుని కాగజ్‌నగర్ మండలంలోని కోయవాగు గ్రామంలో ప్రైమరి పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న నోట్‌బుక్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, నోటుబుక్స్‌తో పాటు మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, బీఆర్ఎస్ నాయకులు కలీం, గోవిందుల రాజు, పుల్‌జెలే విలాస్, దుంద్ర వెంకన్న, మహేందర్, శ్యాంసుందర్, రాము, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## అదనపు గదుల ప్రారంభోత్సవం

బోథ్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పిప్పల్‌ధరి గ్రామ పంచాయతీలో మండల పరిషత్ నిధులు ఎనిమిది లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల అదనపు గదులను ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పిప్పల్‌ధరి గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ శ్రీధర్ చొరవ ఎంతో ఉందన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిర్మించడం అన్ని మౌలిక సదుపాయాలతో సర్వాంగులతో రూపుదిద్ది విద్యార్థులకు మంచి విద్యను అందించడంలో ముందుకు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్ ఎంఈఓ, భూమారెడ్డి, ఎంపీడీఓ లక్ష్మణ్, ఎంపీఓ జీవన్‌రెడ్డి, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతంలో స్పృహా కోల్పోయి పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తి

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సోమవారం బంధం రేగడి అటవీ ప్రాంతంలో ఒక యువకుడు స్పృహా కోల్పోయి పడి ఉన్నారు. గమనించిన మేకల కాపర్లు పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించగా ఎస్సై సాయన్న సంఘటన స్థలానికి చేరుకున్నారు. స్పృహా కోల్పోయి పడి ఉన్న వ్యక్తిని నేరడిగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు సీటీ అబ్జర్వేషన్‌లో ఉంచడం జరిగింది.ఈ వ్యక్తి యొక్క వివరాలు తెలిసిన వారు గానీ, సంబంధిత వ్యక్తులు గానీ నేరడిగొండ ఎస్సై సాయన్నకు, రిమ్స్ ఆదిలాబాద్ పోలీసు అవుట్ పోస్టు వారిని కానీ 8712679947 సంప్రదించాలని కోరారు.

## కార్యకర్తలు సమరానికి సన్నద్ధం కండి

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



బోథ్ నియోజక వర్గ పర్యటనలో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ ఎన్నికలు అనే సమరానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఈనెల 22 నుంచి 30వ వరకు ప్రతి కార్యకర్త పోలింగ్ బూత్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి భారతీయ జనతా పార్టీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తారన్నారు. ఈసందర్భంగా బోథ్ మండల సంయుక్త మోర్చాల సమ్మేళం నిర్వహించి కార్యకర్తలకు, నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు సాకటి దశరథ్, రత్నాకర్‌రెడ్డి, మయూర్ చంద్ర, మానాజీ, సూర్యకాంత్, శేఖర్

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త :**



ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారులు రాజేశ్వర్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు అధికారులు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ఏజెంట్ల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి డోర్ డోర్ సర్వే నిర్వహించాలని, ఓటరు జాబితాలో వివరాల నమోదు కొరకు ఫారం 6, ఓటర్ జాబితాలో వివరాల సవరణ, మార్పులు తొలగింపులు కొరకు వినియోగించే ఫారాలపై అవగాహన కల్పించాలని స్పష్టమైన జాబితా పెంపొందించేందుకు కృషిచేయాలని తెలిపారు. ప్రతీ పోలీస్ కేంద్రంలో రాజకీయ పార్టీలు వారి ఏజెంట్లను నియమించుకోవాలని, అధికారులతో కలిసి జాబితా రూపొందించడంలో సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కెకె-5 భూగర్భ గని విస్తరణకు ప్రజాభిప్రాయ సేకరణ

**మందమర్రి, ప్రభాతవార్త**





మంగళవారం కెకె-5 భూగర్భ గని విస్తరణకు సంబంధించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సిఐఎస్ఎఫ్ క్యాంపస్ మందమర్రిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభావిత ప్రాంత గ్రామల ప్రజలు మేధావులు, పర్యావరణ ప్రేమికులు అధిక సంఖ్యలో హాజరై వారి అభిప్రాయాలను తెలిచజేశారు. యుఖ్యంగా ప్రభావిత గ్రామీణ ప్రజలు గ్రామాలకు అవసరమైన విద్య, వైద్యము, రోడ్లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలని భూమి కోల్పోతున్న ప్రజలకు సింగరేణి సంస్థలో జీవనోపాధి కల్పించాలని కోరారు. ఈసందర్భంగా మందమర్రి జియం జి.మోహన్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రభావిత గ్రామల ప్రజలకు కావలసిన అన్ని సదుపాయాలను సంస్థ కల్పిస్తుందని ఆర్అండ్ఆర్ నిధుల కేటియింపు, యువతకు ఆర్మీ రిక్రూట్‌మెంట్, పోలీస్ ఉచిత శిక్షణ తరగతులు, సింగరేణి సేవా సమితి ద్వారా మహిళలకు వివిధ విభాగాల్లో ఉచిత శిక్షణ, ప్రభావిత ప్రాంతాలకు రోడ్లు, మంచినీటి సౌకర్యం, ఆన్సలరీ యూనిట్స్ ద్వారా యువతకు చేయూతనిస్తూ అద్దె వాహనాల టెండర్స్ మొదలైన అంశాలలో ప్రభావిత ప్రాంత గ్రామాల్లో ప్రజలకు సింగరేణి సంస్థ ప్రాధాన్యత ఇస్తుందని అలాగే ఈ ప్రాజభిప్రాయ సేకరణలో ప్రభావిత ప్రాంతా గ్రామాల ప్రజలు అడిగిన విషాయలను సంస్థ దృష్టికి తీసుకెళ్లీ పరిష్కారం దిశగా కృషి చేస్తానని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మంచిర్యాల్ బి.రాహుల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ జి.లక్ష్మణ్ ప్రసాద్ అసిస్టెంట్ ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ ఎం.మానస, ఎస్వోటుజియం రాజేశ్వర్ రెడ్డి, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి శ్యాంసుందర్ అన్ని యూనియన్ల ప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ముంపు గ్రామాల ప్రజలు, సింగరేణి ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కోసం ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

**చింతలమానేపల్లి ,ప్రభాతవార్త :**



విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మండలంలోని గూడెం,కర్జెల్లి గ్రామాల్లో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఎంపికైన పాఠశాలలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని కేసిఆర్ నాయత్వకంలో అనేక సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రైతులకు రైతు భీమా, రైతు బంధు పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల బాగు కోసం ప్రత్యేకంగా పాఠశాలలను తీర్చిదిద్ది విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన ఊరు మన బడి కార్యక్రమాన్ని చేపట్టి అద్భుతంగా తయారు చేసిందని తెలిపారు. మండలంతో పాటు గూడెం వంతెన నిర్మాణం చేసుకున్నామని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పూర్తి చేశామని తెలిపారు. బాబాసాగర్ నుండి కర్జెల్లి గ్రామ చివరి వరకు నూతన బీటి రోడ్డు మంజూరు అయిందని పనులను త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు డబ్బుల నానయ్య బసర్కర్ విశ్వనాథ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు జగ్గాగౌడ్, తహసీల్దార్ మస్కుర్ అలీ, ఎంపిడిఓ సుధాకర్ రెడ్డి, సర్పంచ్‌లు చౌదరి నానయ్య, రాఘవరెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ డోకె రాజన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోసిన్, కో ఆప్షన్ సభ్యులు నాజిమ్ హుస్సేన్, చైర్మన్ చౌదరి అంజన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న పోలీస్ అధికారులకు సన్మానం

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**

బదిలీపై వెళ్తున్న పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ సన్మానం చేశారు. మంగళవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆసిఫాబాద్ డిపిఓలో ఏవోగా విధులు నిర్వర్తిస్తున్న భక్త ప్రహ్లద్ బదిలీపై ఆదిలాబాదన వెళ్లనున్నారని , సిసిఎస్ ఎన్స్పెక్టర్ కలిముల్ల ఖాన్ బదిలీపై కరీంనగర్ -2కు వెళ్లనున్నారని పేర్కొన్నారు. ఉద్యోగంతో పాటు కుటుంబానికి సమయం కేటాయించడం ముఖ్యమంని, ఉద్యోగం ఎక్కడ చేసినా క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా చేయడం ముఖ్యమని తెలిపారు. అనంతరం వారు ఏచసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, సీఐలు సుధాకర్, రాణాప్రతాప్, పవన్‌కుమార్, రమేష్, ఆర్ఐలు భరత్ భూషన్, శ్రీనివాస్, కిరణ్, నూతన ఏఓఆర్ శ్రీనివాస్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఎ. శ్రీనివాస్, ఆర్ఎస్ఐలు కిరణ్, సందీప్, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.



# మహార్ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

**కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :**



మహార్ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, ఎమ్మెల్యే కోనేరు కోనప్పలకు మంగళవారం తెలంగాణ మహార్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి దీపక్, సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్రం భీం జిల్లాలో ఎస్సిలలో 80 శాతం మహార్‌లు ఉన్నారని గత కొన్ని సంవత్సరాల క్రితం నేతకాని సర్టిఫికెట్ ఇచ్చే వారని, కానీ 2000 సంవత్సరం నుండి మాల దృవీకరణ పత్రాలు ఇస్తున్నారని తెలిపారు. వాస్తవానికి మేము మహార్‌లం అని తెలిపారు. కావున మహార్ కులం వారికి తహసీల్దార్ వద్దనే కుల దృవీకరణ ప్రతాలు ఇచ్చేలా ఎలాంటి నిబంధన లేకుండా ఇచ్చే విధంగా చూడాలని వినతిపత్రంలో కోరినట్లు వారు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జాడి శివరాం, ఉపాధ్యాక్షులు పుల్ జల్ విలాస్, సీనియర్ నాయకులు ముంజం రాజేశ్వర్, బెడ్డల చరణ్, రాంటెంకి విలాస్, యువజన నాయకులు ప్రశాంత్, మహార్ గ్రామ అధ్యక్షుడు దుప్ప రమేష్, ప్రధాన కార్యదర్శి రాజు, మహార్ నాయకులు రమేష్‌బాబు, పెరుగు గణేష్, పుల్‌జల్ మారుతి, జాడి సదీప్ మౌల్కర్, కిరణ్, చాపిడి శ్యామ్‌రావు, దాగాం రవీందర్, గ్రామ పెద్దలు, యువకులు ఉన్నారు.

# మండలంలో ఘనంగా విద్యా దినోత్సవం

**సిర్పూర్ (టి),ప్రభాతవార్త :**



సిర్పూర్ (టి) మండల కేంద్రంలో పాటు గ్రామాలలో పాఠశాలల నందు ఘనంగా విద్యా దినోత్సవం నిర్వహించారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప , కుమ్రం భీం జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు పాల్గొన్నారు. గురుకుల పాఠశాల నందు అదనపు గదులకు భూమిపూలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సర్కారు పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా తెలంగాణ న రపభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఇందులో బాగంగా ప్రభుత్వ బడుల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు మన ఊరు మన బడి పథకాన్ని ప్రవేశపెట్టి కార్పొరేట్‌కు ధీటుగా అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే కోనప్ప మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉదయం పూట అల్పాహం మధ్యాహ్నం భోజనం ఏకరూప దుస్తులు పుస్తకాలు ఉచితంగా పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలరాజ్ సంధ్యారాణి, సుధారాణి, కోఆప్షన్ సభ్యులు కిజర్ హుస్సేన్, తోట మహేష్, అఖిల్ , ఇఫాత్ హుస్సేన్, ఆశిక్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా దినోత్సవం

**బెజ్జూర్,ప్రభాతవార్త :**



బెజ్జూర్ మండల వ్యాప్తంగా మంగళవారం అన్ని గ్రామాల్లోనూ తెలం గాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని జడ్పిఎస్ఎస్ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు ఏసిన సమావేశంలో ఎంపిటిసి పర్వీన్ సుల్తానా ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యా విధానం మెరుగుపడిందని విద్యార్థులందరికి సన్న బియ్యంతో భోజనం అందించడం, గురుకులాల సంఖ్య పెంపుతో విద్యార్థులను నాణ్యమైన విద్యను అందించడం మరియు మన ఊరు మన బడి పథకాన్ని ప్రవేశపెట్టి విద్యా సంస్థలన్నీటిని పునరుద్ధరించడం నూతన భవనాలు నిర్మించడం కేజి టు పిజి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రశపెట్టడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొట్రంగి శారద, ఎస్ఎంసి చైర్మన్ మెస్రం రాజు, నాయకులు తెలంగాణ జావీద్ కొట్రంగి భీమన్న, పెద్దల వెంకటి, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురుకులంలో ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన ఆర్సీవో కొప్పుల స్వరూపరాణి

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*

తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో మంగళవారం రోజున విద్యా దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా మహా నీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఐనాల సైదులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు తెలంగాణలోని సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా జానపద నృత్యాలు, తెలంగాణ సాహితీ పరుల వేషధారణలో కవి సమ్మేళనం నిర్వ హించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెవేర్చ డంలో తమ ప్రాణాలను సైతం లెక్కచే యకుండా పోరాడిన తెలంగాణ అమరవీరులను జ్ఞప్తి తీసుకొచ్చేలా విద్యార్థులు ప్రత్యేకంగా రూపొం దించిన డ్రామాను ప్రదర్శించారు. అదే విధంగా విద్యార్థులు వేసిన పిరమిడ్స్ నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంక్షేమ గురుకులాల



ఆర్సీఓ విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నెరవేర్చి పది సంవ త్సరాలు అయిన సందర్భంగా దశాబ్ది ఉత్స వాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిరోజు ఒక్కో పేరుతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20వ తేదీన ఎడ్యేకేషన్‌గా సిఓఈలో పెద్ద ఎత్తున నిర్వహించు కోవడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గురు కులాలకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. దేశ చరిత్రలోనే ఎన్నడూ లేనంత గొప్పగా గురకుల విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యా అవ కాశాలను పొందిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బెల్లంపల్లి విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉన్నత విద్యా అవకాశాలు పొందడం పట్ల ఆర్సీవో సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు అధ్యాపకులు సమిష్టి కృషితో ఐఐటి, నీట్ ఇతర జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చూపేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వల్ల ఇతర గురుకులాలకు బెల్లంపల్లి ఆదర్శంగా నిలిచింద న్నారు. ఈ విద్యాసంవత్సరం జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న తల్లిదం డ్రులను, పేరెంట్స్ కమిటీ సభ్యులను సన్మానించారు. ఎడ్యుకేషన్ డే సందర్భంగా విద్యార్థులకు



పద్యాలు పాడించి, తెలంగాణ కవుల కవితాగానం చేయించారు. విద్యార్థులకు స్పెషల్ ఫుడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె.రాజ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లి దండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్ సీటి అవార్డుతో మున్సిపల్ చైర్మన్

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



అటవీ శాతాన్ని గణనీయంగా పెంచడం, జీవకోటికి స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమాన్ని ఆదిలాబాద్ పట్టణంలో పకడ్బందీగా అమలు చేసి పచ్చదనం పెంపు కోసం చేసిన ప్రత్యేక కృషికి గానూ గ్రీన్ సిటీ అవార్డుకు ఎంపికైంది. ఇటీవల రెవెన్యూ వృద్ధి, మెరుగైన సేవల విభాగంలో పురపాలకం ఓ అవార్డును సాధించగా, తాజాగా మరో అవార్డు వరించడం పట్టణ పురోగతికి అద్దం పడుతోంది. కాగా సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ హరిత ఉత్సవ వేడుకల్లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతుల మీదుగా మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ గ్రీన్ సీటి అవార్డును స్వీకరించారు. ఈసందర్భంగా మంత్రి, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, కమిషనర్ శైలజలను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్‌లోనూ కనబరుస్తూ పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుంచాలని కోరారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి

## సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప హామీ

*కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :*




కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు త్వరలో మరిన్ని వసతులు చేకూరేలా కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పేర్కొన్నారు. తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్బంగా కళాశాలలో పాత భవనానికి మరమ్మతులు మరియు సెమినార్ హాల్ పూర్తి చేయడం, కళాశాలకు పూర్తి స్థాయిలో విద్యుత్ సౌకర్యం కల్పించడం, మూత్రశాలల నిర్మాణం మొదలగు వాటికి సంబంధించి పనులను జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. వీటిని సకాలంలో పూర్తి చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.డి.లక్ష్మినర్సింహం, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీయర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీయర్ బి.ఆర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, డా.సిహెచ్ రాజు, జనార్ధన్, రాజేశ్వర్, దత్తాత్రేయ పాల్గొన్నారు.

## ఈనెల 25న డిడిఎన్

# అర్చకుల సమావేశం

*ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :*

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ధూప దీప నేవేద్య (డిడిఎన్) అర్చకుల సమా వేశాన్ని ఈనెల 25న నిర్వహి స్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ శర్మ, ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసే ఈ సమావేశంలో జిల్లా డిడిఎన్ అర్చకుల నిర్ణయం మేరకు నూతన జిల్లా కమిటి ఎన్నుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆలయాల్లో డిడిఎన్ పథకం కింద పనిచేస్తున్న అర్చకులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## గ్రంథాలయాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే దివాకర్ రావు

*దండేపల్లి, ప్రభాతవార్త*



తాళ్లపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయంను మంగళవారం మంచిర్యాల శాసన సభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాహుల్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థులు గ్రంథాల యాన్ని సద్విని యోగప రుచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, గూడెం సహకార సంఘం అధ్యక్షుడు బెడుద సురేష్, తహసిల్దార్ హన్మంతరావు, మండల స్పెషల్ ఆఫీసర్ ప్రకాష్,ఎంపడివో మల్లేశం, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, సర్పంచులు కుర్సెంగ కళావతి, లచ్చుపటేల్, ఉపసర్పంచ్ పుట్టపాక తిరుపతి, బట్టు రాజయ్య నాయకులు మ్యాడ దయాకర్, లక్ష్మణన గౌడ్, దావూద్ ఖాన్, రవి, రాజశేఖర్, మహేష్, అజయ్, శ్రీకాంత్, కుమార్, ఏఈ విక్రమ్, కార్యద ర్శులు సత్యనారాయణ, ఖలీమ్, మౌనిక, సత్తయ్య యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొనికి వనం చెట్ల పెంపకం

## పరిశీలించిన డిఆర్డివో పిడి విజయలక్ష్మి

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



గోపా ల్‌పేట్ శివారులో పొనికి వనంలో చెట్ల పెంపకం చేయ డానికి పొనికి వనంను మంగళ వారం రోజు డిఆర్‌డివో పిడి విజయ లక్ష్మి పరిశీలించారు. పొనికి చెట్లు నాటే ప్రదేశంనడు పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ సల్ల లింగవ్వ, ఎపిడి ఒన ప్రసాద్, ప్లాంటేషన్ సూపర్ వైజర్ రఫి, ఎంపివో లక్ష్మారెడ్డి, ఇసి సాగర్, టిఎ లక్ష్మి కాంత్, ఎఫ్ఎలు పాల్గొన్నారు.



## పాఠశాలలో రాగి అంబలి

# పంపిణీ ప్రారంభం

*ఉట్నూర్, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో మంగళవారం నిర్వహిస్తున్న దశాబ్ది వేడుకల్లో భాగంగా విద్య దినోత్సవంలో ఎమ్మెల్యే అజ్మీరా రేఖశ్యామ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా మెరుగు పరిచి ఆధునీకరణ చేసిన తరగతి గదులను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర పాలకుల చేతులలో వివక్ష గురైన మన ఊరు మనబడి నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ చేతులలో వివక్ష గురైన మన ఊరు మనబడి నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత అభివృద్ధి పంతలో దూసుకొని పోతుందన్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచే అమలు చేస్తున్న రాగి అంబలి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పాఠశాల దుస్తులు అందజేసి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈకార్య క్రమంలో ఉట్నూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే సర్కార్ ధ్యేయం

## -ఎమ్మెల్యే జోగురామన్న

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



కార్పొరేట్ స్థాయిలో నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చడమే ధ్యేయంగా సర్కార్ పాఠ శాలలో అన్ని వసతులు సమకూరు స్తున్నా మని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా నిర్వహించిన విద్యా దినోత్సవ వేడుకలను బంగారుగూడ ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు సాదరంగా స్వాగతం పలికారు. మనబస్తీ మన బడి కింద చేపట్టిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, డీఈఓ ప్రణిత, మున్సిపల్ కమిషనర్ శైలజ, ఎంపీపీ గంద్రత్ రమేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్, అజయ్ పాల్గొన్నారు.